
https://vijayamdaily.com
# విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 6
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
శనివారం / అక్టోబర్ 15 / 2022
https://vijayamdaily.com



## భూసేకరణ ప్రక్రియ
# త్వరగా పూర్తి చేయండి

- అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మంప్రతినిధి, అక్టోబర్ 14(విజయంన్యూస్):** జిల్లాలో వివిధ ప్రాజెక్టులకు చేపడుతున్న భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని ప్రజ్ఞ సమావేశ మందిరంలో అధికారులతో భూసేకరణ, పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో నేషనల్ హైవే ల విస్తరణ పనులు చురుగ్గా జరుగుతున్నాయన్నారు. ఖమ్మం - దేవరాంపల్లి గ్రీన్ ఫీల్డ్ సెక్షన్ క్రింద జిల్లాలో 89.174



కి.మీ. పొడవునకుగాను 1356.2025 ఎకరాల భూసేకరణ జరిగింది. ఇట్టి ప్రాజెక్టును 3 ప్యాకేజీలుగా విభజించడం జరిగిందని, భూసేకరణ పూర్తి చేసి, భూ నిర్వాసితులకు పరిహారం చెల్లించామన్నారు. కోదాడ-ఖమ్మం నాలుగు వరసల 22.35 కి.మీ. పొడవు గల రహదారి కొరకు భూసేకరణ పూర్తి చేయగా పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. నాగపూర్-అమరావతి (ఖమ్మం -వరంగల్ సెక్షన్) ప్రాజెక్ట్ కొరకు జెఎంఎస్ సర్వే ప్రక్రియ పురోగతిలో ఉందని ఆయన తెలిపారు. నాగపూర్-అమరావతి (ఖమ్మం - విజయవాడ సెక్షన్)

- మిగతా 2లో

## హ్యాట్రిక్ విజయం దిశగా...
# రేగ...

- ఇకనైనా ప్రజాసేవ చేయండి....
- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి...
- చిల్లర రాజకీయాలు చేస్తే ఉపేక్షించేది లేదు...
- నమ్ముకుని వచ్చిన ప్రజలకు జవాబుదారీగా ఉండాలి....
- నాయకులకు కార్యకర్తలకు దిశా, నిర్దేశాలు చేసిన రేగ...




**మణుగూరు, అక్టోబర్ 14, (విజయం న్యూస్):** ఇకనైనా ప్రజాసేవ చేయాలని చిల్లర రాజకీయాలు చేస్తే సహించబోమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఆయన దిశా నిర్దేశాలు చేశారు. ప్రతి ఒక్కరూ ప్రజలకు జవాబుదారీగా ఉండాలని.. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. దీనిని ఎవరు అతిక్రమించిన వార్డు మెంబర్ నుండి జడ్పిటిసి వరకు ఎవర్ని ఉపేక్షించేది లేదని ప్రజల కోసం పనిచేసే వారే పార్టీలో ఉంటారని గట్టిగా హెచ్చరించారు సమాచారం. ప్రతి ఒక్కరూ పార్టీ నిబంధనలను పాటిస్తూ బిఆర్ఎస్ లక్ష్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కోవర్టు రాజకీయాలు చేస్తే సహించబోనని సమావేశానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి గట్టి వార్నింగ్ ఇచ్చినట్లు సమాచారం. సొంత పార్టీని నమ్ముకున్న కార్యకర్తల దగ్గరే డబ్బులు వసూలు చేయడం అత్యంత బాధాకరమని అలాంటి నాయకుల చిట్టా నాదగ్గర ఉందని ఇకనైనా అలాంటి చిల్లర రాజకీయాలు మానుకోకపోతే వారి చిట్టా ముగుస్తుందని గట్టిగా హెచ్చరించారు. రాబోయే ఎన్నికల్లో పార్టీని గెలిపించే దిశగా ప్రతి ఒక్కరూ పని చేయాలని ఎవరెవరు ఏమి చేస్తున్నారో అన్ని గమనిస్తూ ఉంటున్నామని కోవర్టు రాజకీయాలు చేసే వారిని త్వరలోనే పక్కకు పెట్టడం జరుగుతుందన్నారు. ప్రజా సేవ చేసేవారికి పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందని పార్టీ కోసం కష్టపడిన వారికి ప్రత్యేక గుర్తింపు కలిపిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారట. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేస్తూ ప్రజాసేవ చేయాలని సూచించినట్లు తెలుస్తోంది.

- మిగతా 2లో

## కొత్త రేషన్
# కార్డులెక్కడ..?

- 8ఏళ్ల నుంచి కొత్తకార్డులేందుకు ఇవ్వడం లేదు
- పేదప్రజలపై ప్రభుత్వానిది సవితిప్రేమ
- కాంగ్రెస్ కార్పోరేటర్లంటే మంత్రికి, మేయర్‌కు ఎందుకు కక్ష
- ఏడాదిన్నర అవుతున్న5వ డివిజన్ కు ఒక్క పనికల్పించారా..?
- ప్రజాప్రతినిధులంటే గులాబీ పార్టీకి గుబులు,భయం
- భారత్ జోడో గ్రామయాత్రంలో పీసీసీ మెంబర్, ఖమ్మం నగర అధ్యక్షుడు మహ్మద్ జావిద్ ఆగ్రహం
- 5వ డివిజన్ ప్రజలకు కాంగ్రెస్ అండగా ఉంటుంది
- అధికారం వస్తే 5వ డివిజన్ సమస్యలను పరిష్కరిస్తాం
- ప్రజా సంక్షేమం కోసమే రాహుల్ గాంధీ పాదయాత్ర
- ఖమ్మం నగరంలోని 5వ డివిజన్‌లో నాల్గొవ రోజు జోరుగా భారత్ జోడో పాదయాత్ర




**ఖమ్మం, అక్టోబర్ 14(విజయం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం వచ్చి 8ఏళ్లు గడిచింది.. ఇప్పటి వరకు పేదప్రజలకు ప్రభుత్వం ఇవ్వాల్సిన రేషన్ కార్డులు ఇవ్వలేదు.. అసెంబ్లీలో, ఎన్నికల సమయంలో

- మిగతా 2లో

# ఇల్లందుకు పీసీసీ మెంబర్లుగా వీరేనా..?

- ఒకరికి కోఆప్షన్ వచ్చే అవకాశం..?
- 17న ఓటింగ్ కు హాజరు కానున్న మెంబర్లు

**ఖమ్మంప్రతినిధి, అక్టోబర్ 14(విజయంన్యూస్):** పీసీసీ మెంబర్ల నియామకం దాదాపుగా పూర్తైయ్యినట్లే కనిపిస్తోంది. గత కొద్ది రోజులుగా పీసీసీ మెంబర్ల నియామకం విషయంలో ఇటు పీసీసీ, అటు ఏఐసీసీ తర్జన భర్జన పడుతున్న పరిస్థితి ఉంది. ఒక్కోక్క నియోజకవర్గానికి ఇద్దరు చొప్పున అంటే ఏ బ్లాక్, భీబ్లాక్ ఇంచార్జ్ లను మాత్రమే పీసీసీ మెంబర్లుగా నియమించడం అచారంగా వస్తుంది. జిల్లాకు ఒక్కటో, రెండో కోఆప్షన్ మెంబర్లుగా అవకాశం ఇస్తారు. కానీ ఈ సారి మాత్రం ఇష్టానుసారంగా ప్రకటించిన పరిస్థితి ఏర్పడింది. దీంతో పెద్ద ఎత్తున విమ్మర్శలు రావడంతో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి ఏఐసీసీకి ఫిర్యాదు చేశారు.




- మిగతా 2లో

## హ్యాట్రిక్ విజయం దిశగా రేగ..

(మొదటి పేజీ తరువాయి)

ఏదేమైనా రేగా కాంతారావు చరిష్మాతో ప్రత్యర్థులు బయటికి రాలేని పరిస్థితులు నెలకొన్నాయి. నియోజకవర్గంలో ప్రతిపక్షాల ఉనికి కోల్పోయే పరిస్థితులు కనబడుతున్నాయి. ఇదే జరిగుతే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రేగా కాంతారావు హ్యాట్రిక్ కొట్టే ఛాన్సులు లేకపోలేదని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎవరు ఎన్ని కుటిల ప్రయత్నాలు చేసిన భారీ మెజార్టీటితో గెలవడం కాయం అని నియోజకవర్గ చరిత్రను తిరగరాయటం కూడా కాయం అని ఆత్మ విశ్వాసంతో మాట్లాడి కార్యకర్తల్లో జోష్ నింపారు.

## భూసేకరణ ప్రక్రీయ త్వరగా పూర్తి చేయండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రాజెక్ట్ కొరకు జెఎంఎస్ సర్వే ప్రక్రియ పురోగతిలో ఉందన్నారు. ఖమ్మం -కురవి నాలుగు వరసల రహదారి కొరకు జెఎంఎస్ సర్వే ప్రక్రియ చేపట్టుతున్నట్లు ఆయన తెలిపారు. కొండపల్లి – కాజీపేట 3వ రైల్వే లైన్ విద్యుత్ సౌకర్యంతో నిర్మాణానికి గాను భూ సేకరణకు చర్యలు చేపట్టామని ఆయన అన్నారు. జిల్లాలో సీతారామ లిఫ్ట్ ఇర్రిగేషన్ ప్రాజెక్ట్ కొరకు 6 మండలాలకు చెందిన 18 గ్రామాల నుండి భూ సేకరణ వివిధ దశల్లో వున్నదన్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీకి సంబంధించి జేవీఆర్ ఓసి ప్రాజెక్ట్–XXకు గాను భూసేకరణ కు అవార్డు పాస్ చేసి, భూనిర్వాసితులకు నష్టపరిహారం చెల్లింపు జరిగిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, ఇర్రిగేషన్ సిఇ శంకర్ నాయక్, రైల్వే డిప్యూటీసిఇ అమిత్ అగర్వాల్, ఆర్డీవోలు రవీంద్రనాథ్, సూర్యనారాయణ, నేషనల్ హైవే పిడి దుర్గాప్రసాద్, ఆర్ అండ్ బి ఇఇ శ్యామ్ ప్రసాద్, సింగరేణి జిఎం జె. రమేష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందుకు పీసీసీ మెంబర్లుగా వీరేనా..?

(మొదటి పేజీ తరువాయి)

దీంతో రంగంలోకి దిగిన కేసీ. వేణుగోపాల్ నియోజకవర్గానికి ఇద్దరు చొప్పన పీసీసీ మెంబర్లను ఎంపిక చేశారు. కాగా ఇప్పటికే అన్ని నియోజకవర్గాలకు పీసీసీ మెంబర్లను ఎంపిక చేయగా, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గంకు పీసీసీ మెంబర్లను ఎంపిక చేసే విషయంలో పీసీసీ ఆలోచనలో పడ్డారు. ఇల్లందు నియోజకవర్గం మూడు జిల్లాలో ఉండటం, ఆయా జిల్లాలకు సంబంధించిన నాయకత్వం ఫిర్యాదులు చేసుకోవడం పట్ల ఆ నియోజకవర్గ పీసీసీ మెంబర్ల నియామకాన్ని పునరాలోచించారు. ఆ నియోజకవర్గంలో డాక్టర్ రవి, చీమల, రాంరెడ్డి గోపాల్ రెడ్డి తదితర నాయకత్వానికి ముందుగా పీసీసీ మెంబర్లుగా నియమించినట్లు తెలిసినప్పటికి ఆ తరువాత ఇద్దరు పేర్లను ఖారారు చేసినట్లు తెలుస్తోంది.

### పీసీసీ మెంబర్లు వీరేనా..?

ఇల్లందు నియోజకవర్గానికి పీసీసీ మెంబర్లుగా ఇద్దరు పేర్లను అదిష్టానం ఖారారు చేసినట్లు తెలుస్తోంది. పీసీసీ కార్యదర్శిగా పనిచేస్తున్న ఎడ్ల శ్రీరామ్ యాదవ్, మహబూబాబాద్ జిల్లా కు చెందిన వెన్నం శ్రీకాంత్ రెడ్డి పేర్లను ఖారారు చేసినట్లు సమాచారం. అయితే పీసీసీ కోఆప్షన్ సభ్యుడిగా రాష్ట్రానికి 32మందిని తీసుకునే అవకాశం ఉండగా ఇల్లందు నియోజకవర్గానికి సంబంధించిన ఓ నాయకుడికి అవకాశం కల్పించాలని నిర్ణయించినట్లు సమాచారం. అయితే ఈ పేర్లు ఇప్పటి వరకు అధికారికంగా ప్రకటించకపోయినప్పటికి నాయకుల సమాచారం మేరకు ఇల్లందు నియోజకవర్గం వారు వ్యతిరేకిస్తున్నట్లు సమాచారం. మహబూబాబాద్ జిల్లాకు చెందిన వ్యక్తిని ఇల్లందు నియోజకవర్గానికి ఎలా నియమిస్తారని ఆరోపిస్తున్నారు. పీసీసీ మెంబర్లుగా ఎంపికైన వీరందరు ఈనెల 17న ఏఐసీసీ అధ్యక్షుడి ఎన్నికకు హాజరై ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.



## కొత్త రేషన్ కార్డులెక్కడ..?

(మొదటి పేజీ తరువాయి)

ఉచిత ప్రకటనలతో ఊదరగొడుతున్న సీఎం కేసీఆర్ 8ఏళ్లలో ఏ ఒక్కరికి కొత్త రేషన్ కార్డు ఎందుకు ఇవ్వలేదని పీసీసీ మెంబర్, ఖమ్మం నగర కమిటీ అధ్యక్షుడు మహ్మద్ జావిద్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన కొత్త రేషన్ కార్డులే తప్ప ఇప్పటి వరకు ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద ప్రజలంటే ప్రభుత్వానికి చిన్నచూపు అని, సవితిప్రేమను ఒలకబోస్తున్న ప్రభుత్వం ఉప ఎన్నిక వస్తే తప్ప అభివద్ధి గురించి మాట్లాడటం లేదని ఆరోపించారు. ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు, ఎంపీ రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు సంఘీభావంగా ఖమ్మం నగరంలోఈ నెల10న రఘునాథపాలెం మండలంలోని జింకలతండాలో ఖమ్మం నగర కమిటీ అధ్యక్షుడు ఎండీ.జావిద్ ఆధ్వర్యంలో చేపట్టిన భారత్ జోడో గ్రామయాత్ర శుక్రవారం 5వ డివిజన్ లో ముమ్మరంగా కొనసాగింది. ఈ యాత్రను స్థానిక కార్పోరేటర్ పల్లెబోయిన భారతి, పీసీసీ మెంబర్ వడ్డె నారాయణరావు జెండాఊపి ప్రారంభించారు. అనంతరం టీషర్ట్ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహ్మద్ జావిద్ మాట్లాడుతూ తెలంగాణ రాక ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఏడాది కొత్త రేషన్ కార్డులు ఇచ్చేవారని, పెళ్లైన కొత్త జంట కూడ కొత్త రేషన్ కార్డు తీసుకునేవారని అన్నారు. కానీ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత పెళ్లై పిల్లలకు పిల్లలు పుట్టే వరకు కూడా కొత్త రేషన్ కార్డు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వం మాటల గారడితో ప్రజలను మభ్యపెట్టడం, మోసం చేయడం, దండుకోవడం, జేబులు నింపుకోవడమే చేస్తున్నారని ఆరోపించారు. పేదప్రజలందరికి కొత్త రేషన్ కార్డులివ్వకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

### కాంగ్రెస్ కార్పోరేటర్లంటే ఎందుకు అంత కక్ష్య

టీఆర్ఎస్ కార్పోరేటర్ల తరహాలోనే కాంగ్రెస్ కార్పోరేటర్లు ప్రజాఓట్లతో గెలిచారు. టీఆర్ఎస్ కార్పోరేటర్లకు ఎలా పనులు కల్పిస్తారో కాంగ్రెస్, ఇతర పార్టీ కార్పోరేటర్లకు కూడా అలాగే పనులు కల్పించాలి. అది ధర్మం. కానీ





టీఆర్ఎస్ ప్రభుత్వం, రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మేయర్ పూనకొల్లు నీరజ కావాలనే కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్లపై కక్ష్య కట్టినట్లుగా ఒక్క వర్కు కూడా మంజూరు చేయడం లేదని ఆరోపించారు. పనులు ఇవ్వకపోతే పరిపాలన చేసేదేట్లా..? అని ప్రశ్నించారు. ఖమ్మం నగరాన్ని అభివద్ధి చేశామని గొప్పలు చెబుతున్న మంత్రి పువ్వాడ 5వ డివిజన్ కు ఎందుకు నిధులు కేటాయించడం లేదో..? ఆ డివిజన్ ప్రజలకు చెప్పాలని ప్రశ్నించారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు వస్తే స్థానిక కార్పోరేటర్ కు సంబంధం లేకుండా టీఆర్ఎస్ పార్టీ నాయకులు వచ్చి పంపిణి చేస్తుండటం విడ్డూరమన్నారు. ఈ విషయంపై అనేక సార్లు మేయర్ కు, నగర కమీషనర్ కు ఫిర్యాదు చేసిన చేవిటోడి ముందు శంఖం ఊదినట్లుగానే ఉందన్నారు. 5వ డివిజన్ ప్రజలేవ్వరు ఇబ్బందులు పడోద్దని, మరో ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని, కచ్చితంగా మన ప్రభుత్వం హాయంలో 5 డివిజన్ సమస్యలను పరిష్కరిస్తామని, అభివద్ధి చేసి తీరుతామని అన్నారు.

### అడుగడుగున నిరాజనం

ఖమ్మం నగరంలో నాల్గొవ రోజు 5వ డివిజన్‌లో పాదయాత్ర ప్రారంభించగా యాత్ర రథసారథి ఎండీ జావిద్‌కు స్థానికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక కార్పోరేటర్ పల్లెబోయిన భారతిచంద్రం తిలకం దిద్ది, హారతిచ్చి స్వాగతం పలికి ఆశీర్వదించారు. అనంతరం పాదయాత్రకు భారీగా జనం తరలివచ్చారు. టిపిసిసి సభ్యులు వడ్డే నారాయణ రావు, ఐదో డివిజన్ కార్పొరేటర్ పల్లెబోయిన భారతి చంద్రం, డివిజన్ అధ్యక్షులు ముఖ్య రమేష్, రెండవ డివిజన్ కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వర్లు, ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దెబ్బల సౌజన్య, రఘునాధపాలెం మండలం సీనియర్ నాయకులు భూక్య బాలాజీ, ఖమ్మం నగరం ముస్లిం మైనార్టీ అధ్యక్షులు అబ్బాస్, పార్వతి శ్రీనివాస్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు దామ స్వరూప, దివ్య, ఖమ్మం జిల్లా కార్యదర్శి ఏలూరి రజిని కిలారు రమణ పాలకుర్తి నాగేశ్వరరావు, శంకర్ నాయక్, రఘునాథపాలెం గ్రామం మాజీ సర్పంచ్ రెంటాల ప్రసాద్, కృష్ణ, ఆరో డివిజన్ నుంచి వీరయ్య గౌడ్, దానయ్య, ఐదో డివిజన్ ముఖ్య కాంగ్రెస్ కార్యకర్తలు జక్కుల అశోక్, షరీఫ్, వెంకన్న, దాసరి నాగేశ్వరరావు, రామారావు, బంది వెంకన్న శంకర్, బోజెట్ల సత్యనారాయణ, టిపిసిసి ముస్లిం మైనార్టీ సభ్యులు రబ్బాని, బిల్డర్ సుబ్బయ్య, రఘునాథలం మండలం సీనియర్ కాంగ్రెస్ నాయకులు కరుణాకర్ రెడ్డి, సయ్యద్ గౌస్, గోపి, గట్టి గొప్పలు ఆనందరావు, గోపి నాయక్ సామ్రాజ్యం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

Vijayam TV
జిల్లా స్టాఫర్లు.. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను
వేగవంతమైన మీడియా ..నిజాయితీ కలిగిన మీడియా కావాలని జనం కోరుకుంటున్నారు. అలాంటి ఆలోచనతోనే జనం కోసం.. నిజం కోసం.. ప్రతి వార్త ప్రజల కోసం అనే ట్యాగ్‌లైన్‌తో జనం ముందుకు వచ్చిన మా విజయం తెలుగు టీవీ , యూట్యూబ్ చానల్ ను ప్రారంభించిన అతి కొద్దిరోజుల్లోనే అత్యధిక ప్రజాదరణ పొందింది. అలాంటి దమ్మున మీడియాలో పనిచేసేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాష్ట్రాల నుంచి జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను. ఎటువంటి టార్గెట్‌లు లేవు ఆసక్తి కలిగిన వారు మీ రిజ్యూమ్‌ను hanumananjaiah@gmail.com పంపించగలరు.
విజయం టివి తెలుగు న్యూస్ చానల్





# వై ప్రసాద్ ఆసుపత్రిని ప్రారంభించిన పువ్వాడ

**(ఖమ్మం అర్బన్-విజయంన్యూస్):** ఖమ్మం నగరం వైరా రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన వై ప్రసాద్ ఆసుపత్రిని సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎంఎల్ పువ్వాడ నాగేశ్వరరావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పువ్వాడ నాగేశ్వరరావు మాట్లాడుతూ జనరల్ సర్జన్ గా సుపరిచితులైన వై ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందిస్తూ ఖమ్మం జిల్లా ప్రజల అభిమానాన్ని చూరగొనాలని తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో అధునాతన వైద్య సేవలను అందించాలని తెలిపారు.

ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వహకులకు పువ్వాడ నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. ఆసుపత్రిలోని ఎక్స్ రే విభాగాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రారంభించారు. ఆసుపత్రిలోని పలు విభాగాలను కార్పొరేటర్ బిజి క్లెమెంట్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు కూరపాటి వెంకటేశ్వర్లు, ఐఎంఏ అధ్యక్షులు బాగం కిషన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వహకులు వై ప్రసాదరావు మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా ఖమ్మంలో జనరల్ సర్జన్ గా సేవలు అందిస్తూ నూతనంగా ఆసుపత్రిని ప్రారంభించినట్లు తెలిపారు. ఆసుపత్రిలో అత్యాధునిక పరికరాలను ఏర్పాటు చేసి తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలను అందించనున్నట్లు తెలిపారు. తనతో పాటు తన కుమారుడు యరమనేని వెంకటప్రశాంత్ ఎంఎస్ పూర్తి చేసి జనరల్ సర్జన్, ల్యాప్రోస్కోపిక్ సర్జన్గా ఆసుపత్రిలో సేవలు అందిస్తారని తెలిపారు.

నెట్టెం సింధూర ఎండి పిడియాట్రిక్ పూర్తి చేసిందని ఆమె ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు వైద్య సేవలను అందించనున్నట్లు తెలిపారు. వీరితో పాటు మరి కొంత మంది వైద్యులు ఆసుపత్రిలో అందుబాటులో ఉంటారని తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన మా ఆసుపత్రిలో స్పెషల్ ఐసియు, వెంటిలేటర్స్, అడ్వాన్స్ ల్యాప్రోస్కోపిక్, హైరిస్క్ కేసులు, మాడ్యులర్ థియేటర్స్, న్యూరో ఐసియు, మెడికల్ ఐసియు, ఏఎంసి, స్పెషల్ రూములు, నియోనాటల్ , పిడియాట్రిక్ కేర్, క్యాజువాలిటీ, అంబులెన్స్, ల్యాబ్, ఎక్స్ రే, ఫార్మసి సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఖమ్మంజిల్లా ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు, పురప్రముఖులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా రోడ్డు

**ఏన్కూరు, అక్టోబర్ 14(విజయం న్యూస్):** ఏన్కూరు మండలం రాయమాదారం గ్రామ సమీపంలో ప్రధాన రోడ్డు ప్రమాదకరంగా మారింది. రాయమాదారం గ్రామం నుంచి సూర్య తండాకు వెళ్లే రోడ్డు ఒకచోట సగం వరకు పగిలిపోయి గొయ్యి లాగా ఏర్పడింది. భారీ వర్షాలు మూలంగా రోజు రోజుకి ఈ రోడ్డు కోతకు గురవుతున్నది. ఇదే రోడ్డు మరికొన్ని చోట్ల దెబ్బతిన్నది. రాయమాదారం, సూర్య తండా గ్రామాల ప్రజలు, రైతులు, వాహనదారులు ఈ రోడ్డుపై వెళ్లాలంటే భయాందోళన చెందుతున్నారు. ఏ మాత్రం ఆదమర్చి ప్రయాణించిన ప్రమాదం జరిగే అవకాశం ఉన్నది. రాత్రి వేళలో ఈ రోడ్డుపై ప్రయాణం మరింత ప్రమాదకరంగా మారింది. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ రోడ్డుకు శాశ్వత మరమ్మత్తులు తక్షణమే నిర్వహించాలని రాయమాదారం గ్రామ సర్పంచ్ ముక్తి లక్ష్మీనారాయణ కోరారు.





# పోడు భూముల సర్వేకు అందరూ సహకరించాలి

- సర్పంచ్ కోడి కృష్ణవేణి

**అశ్వాపురం అక్టోబర్ 14 (విజయం న్యూస్):** మల్లెలమాడుగు గ్రామ పంచాయితీ పరిధిలో శివుని గుడి ఏరియాలో జరుగుతున్నట్టువంటి పొడుబుముల సర్వేలో పరిశీలించి పోడుబుముల సర్వేను రైతులందరూ



సహకరించాలని మల్లెలమడుగు గ్రామ పంచాయితీ సర్పంచ్ శ్రీమతి కోడి కృష్ణవేణి రైతులతో మాట్లాడం జరిగింది. ఈ కార్యక్రమంలో (ఎఫ్ ఆర్ సి)కమిటీ చైర్మన్ గుంపెన శ్రీనివాస్ , పంచాయితీ సెక్రటరీ బిందు, పంచాయితీ గుమస్తా శ్రీను, సర్వేర్ రాజు కమిటీ సభ్యులు బలు , సుజాత, మదివి ,నాగమణి, కల్లూరి సుధాకర్ ,వర్డ్ సభ్యుడు తెల్లం మహేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఏకపాత్రాభినయం ,సైన్స్ డ్రామాలో జిల్లా స్థాయి ప్రథమ బహుమతి పొందిన మైనార్టీ గురుకుల బాలికలు

**బూర్గంపహాడ్, అక్టోబర్ 14(విజయం న్యూస్):** మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల బాలికల విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలు




కొత్తగూడెంలోని సింగరేణి పాఠశాలలో నిర్వహించారు. ఈ పోటీలలో ఏకపాత్రాభినయం, సైన్స్ డ్రామా విభాగాలలో జిల్లా స్థాయి ప్రథమ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ గీతా జ్యోతి విద్యార్థులను అభినందించారు జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించడంతో పాటు రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక కావడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థినిలు రాష్ట్రస్థాయిలో పాఠశాలకు గుర్తింపు తేవడంలో కృషిచేసిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
అతితక్కువ కాలంలో సంచలన కథనాలతో
నిఖార్సైన వార్తలతో ఏపార్టీకి, ప్రభుత్వాని కొమ్ముకాయకుడా
ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న
విజయం దిన పత్రికలో పనిచేసేందుకు
మండల, నియోజక వర్గ స్థాయిలో సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత,
ఓర్పు నేర్పు కలిగి, అవినీతి అక్రమాలకు దూరంగా ఉండాలి.
యాడ్స్ టార్గెట్ లేవు.. యాడ్స్ ఇచ్చేవారికి అత్యధిక కమీషన్.
అసక్తి గల వారు సంప్రదించగలరు.
hanumananjaiah@gmail.com
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం
ఖాళీల వివరాలు :
ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్, ఖమ్మం క్రైమ్,
ఖమ్మం వ్యవసాయం, క్రీడల విభాగం
నేలకొండపల్లి, రఘునాధపాలెం,
కొణిజర్ల, మధిర, చింతకాని,
బోనకల్, ముదిగొండ,
ఎర్రుపాలెం, సత్తుపల్లి, పెనుబల్లి,
వేంసూర్, వైరా, జూలూరుపాడు,
ఆర్సీఇన్చార్జ్లు: వైరా, పాలేరు, ఖమ్మం, మధిర.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

కేవలం రూ.299/- లకే
పుట్టినరోజు శుభాకాంక్షల యాడ్
మీరు.. మీ స్నేహితులు.. బంధవులు.. చిన్నారులు
పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పాలనుకుంటున్నారా..
అయితే మీకోరిక తీర్చేందుకు తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రచారం చేసేందుకు
విజయం తెలుగు దిన పత్రిక సిద్ధంగా ఉంది.
కేవలం రూ.299 లకే 4X6 సైజులో పుట్టిన రోజు ప్రకటన ప్రచురిస్తాం
ఎందుకు ఆలస్యం.. వివరాలకు సంప్రదించడి
8309315365

# మీ హృదయం మీ చేతుల్లో పదిలం

- గుండె మెగా వైద్య శిబిరంలో వైద్యులు జంజిరాల

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్):** మీ హృదయం మీ చేతుల్లోనే పదిలంగా ఉండేవిధంగా వైద్యుల సలహాలు, సూచనలు పాటించాలని




ప్రసూన ఆసుపత్రి కార్డియాలజిస్టు వైద్యులు శశివర్ధన్ జంజిరాల, ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ వైద్యులు బాలభాస్కర్ రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సూచించారు. శుక్రవారం నగరంలోని పాత రిజిస్ట్రేషన్ కార్యాలయం, నెహ్రూ నగర్ లోని ప్రసూన ఆసుపత్రి కార్డియాక్, సూపర్ స్పెషాలిటీ ఆధ్వర్యంలో ఉచిత గుండె మెగా వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ఈ నెల 14 నుంచి 16 వరకు మూడు రోజుల పాటు కార్డియాక్ స్కీనింగ్ ప్యాకేజీని రూ.3,700 నుంచి తగ్గించి కేవలం రూ. 999లకే బిపి, షుగర్, క్రియాటినైన్, 2డిఎకో, లిపిడ్ ప్రోఫైల్, ఈసిజి పరీక్షలను నిర్వహించి వైద్య సేవలను అందిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని ఖమ్మం ఉమ్మడిజిల్లాలోని గుండె సంబంధిత వ్యాధి రోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో భాగంగా ఉచిత డాక్టర్ కన్సల్టేషన్ ను కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సర్కార్ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలందించాలి

- పలు పీహెచ్ సీలకు మంజూరైన రూ.2.90కోట్ల నిధుల పనులకు తీర్మాణం
- సాదాసీదాగా జడ్పీసర్వసభ్య సమావేశం





**ఖమ్మంప్రతినిధి, అక్టోబర్ 14 (విజయం న్యూస్):** జిల్లాలో కార్పోరేటు ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక సాంకేతికత కలిగిన వైద్య పరికరాలను సమకూర్చుకొని పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడం జరుగుతున్నదని, వైద్యాధికారులు తమ విధులను సమర్ధవంతంగా నిర్వర్తించాలని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజు అన్నారు. వైద్యాధికారులు తమ విధులను సమర్ధవంతంగా నిర్వహిస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించి జిల్లాలోని 11 చింతకాని, బోనకల్, కూసుమంచి, మాటూరుపేట, వేంసూరు, మంచుకొండ, లంకాసాగర్, ఏన్కూరు, కామేపల్లి, వైరా, తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు మంజూరైన నిధులు రెండు కోట్ల 29 లక్షల 50 వేల రూపాయలకు సంబంధించిన తీర్మాణాన్ని అమోదించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం జిల్లాలోని 11 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అభివృద్ధి మరమ్మత్తు పనులకు సంబంధించి నిధులు మంజూరు అయ్యాయని, వాటిని సక్రమంగా వినియోగించి ఆయా ప్రాంతాలలో సౌకర్యాలు కల్పించుకోవాలన్నారు. ఇదోక సదవకాశంగా భావించి అధికారులు, ప్రజాప్రతినధుల సమన్వయంతో సద్వినియోపర్చుకోవాలన్నారు. ఇంకనూ మిగిలిన మండలాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ప్రస్తుతం నిధులు మంజూరు కాని పక్షంలో భవిష్యత్తులో ప్రతిపాదనలు పంపించి వాటికి కూడా నిధులు సమకూర్చుకోవడం ద్వారా అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వి.వి.అప్పారావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మాలతి, ఆయా మండలాల జడ్పీటిసీలు, ఎం.పి.పిలు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందించే చేయూతను
# మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

- అదనపు కలెక్టర్ స్నేహలత

**ఖమ్మంప్రతినిధి, అక్టోబర్ 14(విజయంన్యూస్):** ప్రభుత్వం మహిళా సాధికారతకు అందిస్తున్న చేయూతను మహిళా స్వయం సహాయక బృందాలు అందిపుచ్చుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని స్థానిక



సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి అన్నారు. శుక్రవారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బల్లెపల్లి శాఖ ద్వారా "నారీశక్తి" పథకం క్రింద మంజూరు అయిన (శారిరోలింగ్) యూనిట్లను అదనపు కలెక్టర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ పేదరిక నిర్మూల సంస్థ (మెప్మా) ద్వారా మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసి వారి ఆర్థికాభివృద్ధికి చేయూతనిస్తూ అన్ని రంగాలలో ప్రోత్సాహాన్ని అందించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సంఘం సభ్యులు సద్వినియోగపర్చుకోవాలని ఆమె తెలిపారు.

ఈ సందర్భంగా స్త్రీ నిధి ద్వారా మంజూరు అయిన ఇస్త్రారాకుల మిషన్, ఫ్యాన్సి షాపు యూనిట్లలను ఆమె పరిశీలించారు. అనంతరం పి.యం స్వానిధి స్ట్రీట్ వెండర్ 2 వ విడత రూ.20,00/-ల చొప్పున ఐదుగురు లబ్ధిదారులకు రూ.1 లక్షకు గాను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా




బల్లేపల్లి శాఖ ద్వారా మంజూరు అయిన పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ రిసోర్స్ పర్సను, స్వయం సహాయక సంఘ సభ్యులకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బల్లెపల్లి శాఖ వారు ఆన్లైన్ విధానం అనే అంశంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బల్లెపల్లి శాఖ మేనేజర్ సందీప్, మెప్మా సిబ్బంది యస్.సుజాత, డి.యం.సి జి. సుజాత, టి.యం.సి బి. రోజ, కమ్యూనిటీ ఆర్గనైజరు, రిసోర్స్ పర్సన్లు, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## సిపిఐ జాతీయ మహాసభలకు
# తరలిన పార్టీ శ్రేణులు

- 29 బస్సులు, 30 కార్లలో 3వేల మందితో కదిలెల్లిన ఎర్రదండు

**ఖమ్మం రూరల్, విజయంన్యూస్:** ఖమ్మం రూరల్ మండలం నుంచి 29 బస్సులు 30 కార్లలో 3వేల మంది ఎర్రదండు విజయవాడలో జరగనున్న సిపిఐ 24వ జాతీయ మహాసభలకు శుక్రవారం తరలి వెళ్లారు. ఏదులాపురం నుంచి 12 , పొన్నెకల్లు-మద్దులపల్లి 1, పెద్దతండ-జలగం నగర్-నాయుడుపేట 1, గొల్లగూడెం 1, ఆరెంపుల-బారుగూడెం 1, ముత్తగూడెం 2, ఆరె కోడు-ఆరెకోడుతండా- చింతపల్లి 1, కాచిరాజు గూడెం-ఎంవి పాలెం 1, కస్నా తండా 1, గూడూరుపాడు-తనగంపాడు 3, పోలిశెట్టి గూడెం-తీర్థాల 1, పల్లెగూడెం 2, రెడ్డిపల్లి 1 బస్సులు వెళ్లాయి. వరంగల్ క్రాస్ రోడ్ లో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ జెండాను ఊపి ప్రారంభించారు. మొదటగా సిపిఐ శ్రేణులు ఉత్సాహంగా పెద్ద ఎత్తున టపాసులను కాల్చారు. ఆయా గ్రామాలలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉన్నం రంగారావు , సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, గిరిజన రాష్ట్ర సంఘం నాయకులు రామ్మూర్తి నాయక్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎడ్లపల్లి శంకరయ్య, సొసైటీ డైరెక్టర్ పాసంగుల చంద్రావు, మాజీ ఎంపీటీసీ ఏలూరి భాస్కరరావు, లింగా వెంకటనారాయణ, తదితర గ్రామ నాయకులు జండాలనూ ఊపి ప్రారంభించారు. రహదారులన్నీ ఎరుపు రంగును పులుముకోగా... సిపిఐ జిందాబాద్ నినాదాలతో పిక్కటిల్లాయి. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు పుచ్చకాయల కమలాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, సిద్దినేని కర్ణ కుమార్, జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కరరావు, నాయకులు ,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఉన్నారు

# 17న జర్నలిస్టు చలో గ్రీవెన్స్ జయప్రదం చేయండి

- ఇండి పెండెంట్ జర్నలిస్ట్ ఫెడరేషన్

**ఖమ్మం, అక్టోబర్ 14(విజయంన్యూస్):** జిల్లా అక్రిడేషన్ కమిటీ రెండవ సారి జరిగి 45 రోజులు అవుతున్న కార్డులు జారీ విషయంలో జరుగుతున్న నిర్లక్షం కు కారణం కలెక్టర్ కల్సి అడగడానికి /వినతి ఇవ్వడానికి అక్టోబర్ 17 న(సోమవారం) జరిగే జర్నలిస్ట్ చలో గ్రీవెన్స్‌నీ అక్రీడేషన్ కోసం ధరకాస్తు చేసిన,వృత్తిలో ఉన్న ప్రతి ఓక్కరుజయప్రదం చేయాల్సిందిగా ఇందిపెండెంట్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఐ జే ఎఫ్)కన్వీనర్ శనగపాటి మురళి కృష్ణ ఓక ప్రకటన లో కొరారు. కడుపు నిండిన వారికి ఆకలితో ఉన్న వాని బాధ తెలియదు అన్న చందంగా కొంతమంది వైఖరి ఉంది.ఈ పరిస్థిల్లో. మన సమస్య ను మనం పరిష్కరించు కొనే ప్రయత్నం చెయ్యాల్సిన అవసరం ఉంది.అందుకే కదిలి రావాలి అని కోరుతున్నాం అన్నారు. కమిటీ ఆమోదించిన లిస్టులో 20 ఏళు అనుభవం ఉన్న వారికి మాత్రమే కార్డులు ఇస్తారు అనే ప్రచారం ఉన్నది. ఆదే నిజమయితే ఆ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం..మొదటి లిస్టులో అనుభవం లేని వారికి,వృత్తికి దూరంగా ఉన్న వారి తో పాటు.మండల స్థాయి వారికి జిల్లా స్థాయి కల్పించి కార్డులు జారీ చేసి ఇప్పుడు ఆంక్షలు పెట్టటం అక్రిడే షన్ అర్హత ఉన్న ప్రతి జర్నలిస్ట్ వ్యతిరేకించాలి.జారి చేసిన,కమిటీ ఆమోదించిన లిస్ట్‌లు బహిర్గతం చెయ్యాలి అని. ఐ జే ఎఫ్ డిమాండ్ చేస్తోంది. ఖమ్మం వేదికగా ప్రా ఈ పోరాటం దేశ వ్యాపితంగా ఆదర్శం కావాలి అని కోరుతున్నము.



# ఘనంగా అట్లతద్దె పండుగ

**ఏన్కూరు, అక్టోబర్ 14(విజయం న్యూస్):** మండలంలోని పలు గ్రామాల్లో అట్లతద్దె పండుగను ఆడపడుచులు ఘనంగా నిర్వహించారు. అశ్వయుజ బహుళ తదియనాడు ఈ పండుగ వస్తుంది. ముఖ్యమైన పండుగలో ఇది ఒకటి. టిఎల్ పేట లచ్చుగూడెం తదితర గ్రామాల్లో అట్లతద్దె పండగను ఘనంగా నిర్వహించారు. గౌరీ దేవికి ప్రత్యేక పూజలు చేసి 11 అట్లను వాయనంగా గౌరీదేవికి సమర్పించారు. ఆడపడుచులు ఆనందోత్సహాలతో ఊయలలు ఊగారు. అనంతరం సామూహిక భోజనాలు చేశారు.





## నూతన టీ స్టాల్ ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**అశ్వాపురం అక్టోబర్ 14 (విజయం న్యూస్):** అశ్వాపురం మండల కేంద్రంలో మెయిన్ రోడ్డు నందు గురు ప్రసాద్ నూతనముగా ఏర్పాటు చేసుకున్న టీ స్టాల్ ను ముఖ్యం అతిధులుగా పాల్గొని ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోడి అమరేందర్, జడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, వైస్ ఎంపీపీ కంచు గట్ల వీరభద్రం, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సూదిరెడ్డి గోపిరెడ్డి, యువజన అధ్యక్షులు గద్దల రామకృష్ణ ,ఎస్సి సెల్ అధ్యక్షులు గోరుముచ్చు వెంకటరమణ , యువజన విభాగం ప్రచార కార్యదర్శి జూపెల్లి కిరణ్ ,మడిపల్లి రమేష్ ,మంద రాంబాబు,జనక ప్రభాకర్ ,కదిరి వీరయ్య ,డేవిడ్,సంపత్,ఇసంపల్లి సురేష్,భాస్కర్,వెంకటేశ్వర్లు, తదితర యువజన నాయకులు పాల్గొన్నారు

## అక్రమంగా తరలిస్తున్న ఇసుకను వెంటనే నిలిపివేయాలి

**అశ్వాపురం అక్టోబర్ 14 ( విజయం న్యూస్):** మండలంలోని చింతిర్యాల ఇసుక అక్రమ వ్యాపారం మరియు జిరో దందా వ్యవహారం విషయంలో ప్రభుత్వా ఆదాయానికి గండి పడుతుందని, అలాగే చింతిర్యాల రోడ్డు మొత్తం లారీల వల్ల



పాడు అయి,అయ గ్రామల ప్రజలు నిత్యం మండల కేంద్రానికి రావాలన్న, అత్యవసర సమయంలో అంబులెన్స్ సేవలు అందించాలన్న అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అవేదన వ్యక్తిం చేశారు. అలాగే ప్రతిరోజు రాత్రి టైంలో జీరో దందా నడుస్తున్న పెద్ద పెద్ద లారీల వల్ల ప్రమాదాలు ఎన్నో జరుగుతున్నాయి .ఈ సందర్భంగా మండల తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్ రెడ్డి,మండలద్యక్షుడు సురకంటి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆనందాపురం రేషన్‌షాపు సీజ్ చేసిన డిటీ శ్రీనివాస్

**అశ్వాపురం, అక్టోబర్ 14(విజయం న్యూస్):** అశ్వాపురం మండల పరిధిలోని ఆనందాపురం గ్రామంలో గల రేషన్ షాపును శుక్రవారం సివిల్ సప్లై డిటి శ్రీనివాస్ సీజ్ చేశారు. వివరాల్లోకి వెళితే ఆనందాపురం గ్రామంలో ఉన్న రేషన్ షాపు నుండి గురువారం సాయంత్రం అక్రమంగా 2.81 క్వింటాల పిడిఎస్ సన్న బియ్యం ను రేషన్ షాపులో పనిచేస్తున్న గుమస్తా అక్రమంగా తరలించేందుకు ప్రయత్నిస్తుండగా గ్రామస్థులు అడ్డుకొని స్థానిక పోలీస్ వారికి, సివిల్ సప్లై డిటి శ్రీనివాస్ కు సమాచారం అందించడంతో శుక్రవారం సివిల్ సప్లై డిటి శ్రీనివాస్



రేషన్ షాపు ఇంచార్జి డీలర్ పైన, రేషన్ షాపు గుమస్తా పైన 6 ఏ కేసు నమోదు చేసి, రేషన్ షాపును సీజ్ చేసినట్లు తెలిపారు. డిటి శ్రీనివాస్ వెంట ఆర్ఐ తోట నాగమణి, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# రక్షణ, ఉత్పత్తి మనకు రెండు కళ్ళు : సింగరేణి ఏరియా జిఎం

- **సింగరేణి 53వ రక్షణ పక్షోత్సవాల సందర్భంగా పీకే ఓసినీ సందర్శించిన రక్షణ తనిఖీ బృందం**
- **బొగ్గు ఉత్పత్తి రక్షణ రెండింటికి సమాంతర ప్రాధాన్యత జిఎం జి వెంకటేశ్వర్ రెడ్డి**
- **సింగరేణి ఓసి కళాకారులు ప్రదర్శించిన కనువిప్పు నాటికను తిలకించిన ఏరియా జిఎం మరియు రక్షణ తనిఖీ బృందం మరియు ఏరియా అధికారులు, కార్మికులు.**

**మణుగూరు రూరల్, అక్టోబర్ 14 (విజయం న్యూస్):** బొగ్గు ఉత్పత్తికి రక్షణకు రెండింటికి సమ ప్రాధాన్యత ఇస్తామని రక్షణతో కూడిన ఉత్పత్తికి ప్రతి ఒక్కరు పాటుపడాలని ఏరియా జిఎం జి వెంకటేశ్వర రెడ్డి అన్నారు ఈనెల 14వ తేదీ నుండి 28వ తేదీ వరకు సింగరేణి వ్యాప్తంగా నిర్వహించు రక్షణ పక్షోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం నాడు రక్షణ తనిఖీ బృందం సభ్యులు పీకే ఓసిని సందర్శించి తనిఖీ చేశారు బృందం కన్వీనర్ తుమ్మలపల్లి శ్రీనివాసరావు నేతృత్వంలో సభ్యులు వి కృష్ణయ్య, ఎస్.వి మురళీధర్ రాజు, బి ఎస్ వి వి ప్రసాదరావు, వి తిరుపతిరావు, ఎస్ శ్రీనివాస్, శ్రీ అజయ్ బాబు సిహెచ్ శ్రీనివాసరావు ఉదయం ఏడు గంటలకే ఓసి -2 గనిని చేరుకున్నారు తొలుత గని ప్రాంగణంలోని కనకదుర్గమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు పీకే ఓ సి యాజమాన్యం, పిట్ సేఫ్టీ కమిటీ ఆధ్వర్యంలో కార్మిక సంఘాల నాయకులు కార్మికులు ఏరియా జిఎం తో పాటు రక్షణ తనిఖీ బృందానికి కూడా మేళ తాళాలతో ఘనంగా స్వాగతం పలికారు కార్యక్రమంలో భాగంగా ప్రాంగణంలోని రక్షణ పతాకాన్ని అతిథులు ఆహ్వానితులు ఆవిష్కరించారు కొబ్బరికాయలు కొట్టారు.

అనంతరం వెదికిపై ఏరియా జిఎం కార్మికుల నుద్దేశించి మాట్లాడారు. సింగరేణి యాజమాన్యానికి రక్షణ ఉత్పత్తి రెండు కళ్ళు లాంటివని ఎంత గొప్పగా ఉత్పత్తి సాధించిన ఏ చిన్న ప్రమాద సంఘటన జరిగినా శ్రమ బూడిదలో పోసిన పన్నీరు అవుతుం దని మనపై వ్యతిరేక ప్రభావం పడుతుందని అభిప్రాయపడ్డారు, అదేవిధంగా పని పరిస్థితులు కల్పించడం ద్వారా అనగా రోడ్లు బ్లాస్టింగ్ డంప్ యార్డ్స్ భారీ యంత్రాల నిర్వహణ సంక్షేమం ఇవన్నీ ఉత్పత్తి పురోగతికి



మూల స్తంభాలని ఆ లక్ష్యాలను పూర్తిస్థాయిలో అమలు చేస్తామని కార్మికుల హర్షధ్వానాల మధ్య ఆయన ప్రకటించారు, రక్షణ తనిఖీ బృందం కన్వీనర్ తుమ్మలపల్లి శ్రీనివాసరావు మాట్లాడారు ఉత్పత్తి ఉత్పాదకత లో మణుగూరు ఏరియాకు మంచి చరిత్ర ఉందని రక్షణ చర్యలు అమలు చేస్తూనే యాజమాన్యం నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యసాధన పరంపరను కొనసాగించాలని ఆయన కార్మికుల హర్షద్వారాల వద్ద ప్రకటించారు మణుగూరు ఏరియాతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు, ఏరియా గుర్తింపు సంఘం ఉపాధ్యక్షులు వి ప్రభాకర్ రావు రక్షణకు సంబంధించి పలు అంశాలను యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చారు,కోవిడ్ నేపథ్యంలో నిలిచిపోయిన 52వ రక్షణ బహుమతులను ఈ సందర్భంగా ఏరియా జియం మరియు రక్షణ తనిఖీ బృందం గుర్తింపు సంఘం నాయకుల చేతుల మీదుగా పీకే ఓసి మరియు కొండాపురం గని అధికారులకు కార్మికులకు సూపర్వైజర్లకు అందజేశారు, పనిలో వృత్తి నైపుణ్యత కన పరచిన పలువురికి బహుమతులు అందజేశారు, సమయ భావం మూలంగా అందరికీ బహుమతులు అందజేయలేకపోతున్నామని మిగిలిన వారికి కూడా త్వరలోనే బహుమతులు అందజేస్తామని అధికారులు తెలిపారు,నా సర్ పాషా రచన దర్శకత్వంలో పీకే ఓసి కళాకారులు ప్రదర్శించిన రక్షణ సందేశాత్మక "కనువిప్పు" నాటికను అందరూ తిలకించారు ప్రతి ఒక్కరూ నమ్మాల్సింది పాటించాల్సింది రక్షణ సిద్ధాంతాన్ని కానీ కర్మ సిద్ధాంతాన్ని కాదు అనే నేపథ్యంలో ఆద్యంతం ఆసక్తిగా కొనసాగిన ప్రదర్శన అందరి ప్రశంసలు అందుకుంది రక్షణ పరంగా అందరిని ఆలోచింపజేసే చక్కని కథతో పాటు కళాకారుల అభినయం కూడా అందరిని ఆకట్టుకుంది నిద్రిస్తే వచ్చేది కల నిద్రను మేల్కొల్పేది కళ అని విమర్శకుల ప్రశంసలు కూడా కళాకారులు దర్శకుడు అందుకున్నారు, సింగరేణి గాయకుడు పవన్ నేతృత్వంలోని ఆర్కెస్ట్రా చక్కని రక్షణ సందేశాత్మక పాటలు పాడారు, అనంతరం అందరితో సామూహిక రక్షణ, మరియు పర్యావరణ ప్రతిజ్ఞ చేపించారు, సభ అనంతరం రక్షణ తనిఖీ బృందం పీకే ఓసి గ్రూప్ ఆఫ్ మైన్స్ పరిధిలోని ఓసి 2,ఓసి-4 మరియువర్క్ షాప్ లు, ఎగ్జిబిషన్, రెస్క్యూ టీం ప్రదర్శన రక్షణ పట్ల ఈ మేరకు అవగాహన కలిగి ఉన్నారు కార్మికులను సభ్యులు అడిగి తెలుసుకున్నారు, యాజమాన్యం చేపడుతున్న రక్షణ చర్యల పట్ల కమిటీ సభ్యులు సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది, రక్షణ పక్షోత్సవాల సందర్భంగా ఓసి-2 ఓసి -4 గనులను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.

ఈ కార్యక్రమంలో పీకే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షులు వి ప్రభాకర్ రావు, ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ మాలోత్ రాముడు, ప్రాజెక్ట్ ఇంజనీర్ జే వీరభద్రుడు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జేవి రమణ, ఓసి 2, ఓసి 4 మేనేజర్లు దండమూడి రాంబాబు, దేవసాని శ్రీనివాసరావు, రక్షణ అధికారి యంలింగ బాబు, వరుణ్, ఇంజనీర్లు దాసరి రాజశేఖర్, D. శ్రీనివాస్, పి సాయినాథ్,ఏరియా అధికారులు నాగేశ్వరరావు, ఫ్రిడ్జ్ రాల్డ్ సీనియర్ పీవో ఎండి మదార్ సాహెబ్ పిట్ కార్యదర్శి సిహెచ్ అశోక్, పిట్ సేఫ్టీ కమిటీ సభ్యులు,పలువురు అధికారులు సూపర్వైజర్లు కార్మికులు ,కార్మిక సంఘాల నాయకులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# అశ్వాపురం గ్రామ పంచాయతీలో రెండవ మహిళా సభ

**అశ్వాపురం అక్టోబర్ 14 (విజయం న్యూస్):** అశ్వాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీమతి బానోత్ శారద అధ్యక్షతన (యు ఎన్ ఐ సి ఈ ఎఫ్ ) వారి ప్రాజెక్ట్ లో భాగంగా రెండవ మహిళా సభను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ క్రింది అంశాలు చర్చించడం జరిగింది. పారిశుధ్యం, త్రాగునీరు,



వీధిదీపాల నిర్వహణ, అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ, హరితహారం, విద్య, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ కార్యక్రమాల పై చర్చించడం జరిగింది. మహిళలకు పురుషులతో సమానంగా సమాన అవకాశా లు కల్పిస్తూ, మహిళా సభలు నిర్వహిస్తూ అందులో మహిళలను ఎక్కువ సంఖ్య లో హాజరు అయ్యేలా ప్రోత్సాహించాలని, మహిళలు ఆర్థిక స్వావలంబనదిశగా అడుగులు వేసేలా స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు తీసుకొని మహిళా సాధికారత సాధించాలని, బడ్జెట్లో, అభివృద్ధి కార్యక్రమాల అమలు, వేతనాలలో పురుషులతో సమాన వాటా ఇచ్చి గ్రామ పంచాయతీ ని జెండర్ ఫ్రెండ్లీ ( లింగ స్నేహ పూర్వక )గ్రామ పంచాయతీ గా మన అశ్వాపురం గ్రామ పంచాయతీని తీర్చిదిద్దుటకు అవసరమగు అన్ని చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరడమైనది. అదేవిధంగా మహిళలకు, బాలలకు గల ప్రభుత్వ పథకాలు , చట్టాల అమలు - లోపాలు గురించి చర్చించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ శ్రీమతి ముత్తినేని సుజాత,ఎంపీడీఓ శ్రీ వరప్రసాద్, ఎంపీవో శ్రీ శ్రీనివాస్, వైస్ సర్పంచ్ శ్రీ చందూలాల్,ఎంపీటీసీ శ్రీమతి గంగా భవాని,వార్డ్ మెంబర్ శ్రీమతి రాధిక, IRMA పరిశీలకులు శ్రీ సంపత్, శ్రీ ఈశ్వర్, ICDS సూపర్వైజర్ శ్రీమతి ధనలక్ష్మి, హెల్త్ సూపర్వైజర్ శ్రీమతి సుందరి,పంచాయతీ కార్యదర్శి శ్రీ కృష్ణ చైతన్య, IKP CC శ్రీమతి రాధారెడ్డి, ANMలు, అంగన్వాడీ టీచర్స్, ఆశా కార్యకర్తలు, SHG గ్రూపు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

vijayam_daily vijayam_telugu vijayam_news విజయం

# మహిళ సంఘం నేత మాదవిరెడ్డి సస్పెండ్

- రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పదవి నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించిన ఫాతీమా రోస్నా



**కూసుమంచి, అక్టోబర్ 14(విజయంన్యూస్):** తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షు రాలు రామసహాయం మాధవిరెడ్డి సస్పెండ్ అయ్యారు. ఆమె పనిచేస్తున్న రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలి పదవి నుంచి సస్పెండ్ చేస్తూ ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి ఫాతీమా రోస్నా శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవలే మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన మహిళా కాంగ్రెస్ సమావేశంలో తనతో పనిచేస్తున్న నాయకుడు మధుసూదన్ రెడ్డితో మాదవిరెడ్డి రాష్ట్ర అధ్యక్షురాలు, ఆఫీస్ బేరర్స్‌పై అనుచితంగా ప్రవర్తించి నందుకు గాను రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సునితారావు సీరియస్ అయ్యారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వగా, కల్పించుకున్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క రాష్ట్ర అధ్యక్షురాలు సునితారావుపై మండిపడ్డారు. మా జిల్లా వాళ్ళపై చర్యలు తీసుకోవాలనుకుంటే ముందు మాకు సమాచారం అందించాలని అన్నారు. ఆయన జోక్యంతో సునితారావు కేసును వాపస్ తీసుకుంది. అయితే మాదవిరెడ్డి నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో జరిగిన సంఘటన వీడియోను ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ కార్యదర్శికి పంపించారు. దీంతో వీడియోలను పరిశీలించిన ఆమె తక్షణమే రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలి పోస్టు నుంచి తొలగిస్తున్నట్లు అధికారికంగా పీసీసీకి లేఖను పంపించారు. దీంతో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ ఒక్కసారిగా ఉలిక్కిపడినట్లైంది. అయితే రామసహాయం మాదవిరెడ్డి స్పందిస్తూ మహబూబ్ నగర్ జిల్లాలో గొడవకు నాకు ఎలాంటి సంబంధం లేదని, కావాలనే నాపై కుట్రపన్ని పదవి నుంచి తొలగిస్తున్నారని ఆరోపించారు.

## పింజరమడుగులో పశు వైద్య శిబిరం విజయవంతం

**కామేపల్లి అక్టోబర్ 14( విజయం న్యూస్):** కామేపల్లి మండలం పింజరమడుగు గ్రామంలో శుక్రవారం జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఖమ్మం వారి ఆధ్వర్యంలో గోపాలమిత్ర పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చూడు కట్టని ,ఎదకు రాని , గర్భకోశ వ్యాధులు ఉన్న పశువులకు చికిత్స మరియు మందులు



పంపిణీ చేయడమైనది. ఈ కార్యక్రమంలో పింజరమడుగు సర్పంచ్ గుగులోతు దేవి, డా.కిషోర్, మండల పశువైద్యాధికారి డాక్టర్ గోపిక్రిష్ణ, కామేపల్లి, ఏడి ఈఓ డి ఎల్ డి ఏ, గోపాల మిత్ర సూపర్వైజర్ నరసింహా రావు గారు, గోపాలమిత్రలు లక్ష్మయ్య, ధర్మ తదితరులు పాలుగొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రింటర్, సౌండ్ సిస్టం వితరణగా ఇచ్చిన గౌతమి స్ఫూర్తి ఫౌండేషన్

**అశ్వాపురం అక్టోబర్ 14 (విజయం న్యూస్):** అశ్వాపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అశ్వాపురం వారికి గౌతమీ స్ఫూర్తి ఫౌండేషన్ హెవీ వాటర్ ప్లాంట్ వారు ప్రొజెక్టర్ ప్రింటర్ మరియు సౌండ్ సిస్టం ను వితరణగా అందజేశారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఐఐటీ,జేఈఈ, కోచింగ్ నడుస్తున్నందువల్ల విద్యార్థులకు మెటీరియల్ అందజేయడానికి కావలసిన ప్రింటర్లు మరియు స్పోకెన్ ఇంగ్లీష్ ను బోధించుటకు అవసరమైన ప్రొజెక్టర్లు సౌండ్ సిస్టంను, సమకూర్చవలసిందిగా గౌతమి స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి సోమయ్య ని విజ్ఞప్తి చేయగా వారు స్పందించి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సత్య ప్రకాష్ కి వీటిని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాము , శ్రీకాంత్ , కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు. గౌతమి స్ఫూర్తి ఫౌండేషన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పట్ల చూపుతున్న సహృదయతకు అధ్యాపక బృందం మరియు విద్యార్థులు హర్ష తెలియకాలు వ్యక్తం చేస్తున్నారు ప్రిన్సిపల్ సత్య ప్రకాష్ గౌతమి స్ఫూర్తి ఫౌండేషన్కు ధన్యవాదాలు తెలిపారు.




# శ్రద్ధాంజలి ఘటించిన అశ్వాపురం మండల BRS పార్టీ నాయకులు

**అశ్వాపురం అక్టోబర్ 14 (విజయం న్యూస్):** అశ్వాపురం మండలం చింతిర్యాల క్రాస్ రోడ్డు కి చెందిన భవాని (7 నెలల గర్భిణీ) ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నది అనే విషయాన్ని తెలుసుకొని వారి స్వగృహమునకు వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి,భౌతిక దేహానికి నివాళులు అర్పించి స్థానిక శాసనసభ్యులు రేగా కాంతారావు దృష్టికి తీసుకెళ్లి తగిన సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే మండలంలోని కళ్యాణపురం గ్రామంలో ఒంటిగాక వీరభద్ర చారి యాక్సిడెంట్ అయి మరణించడంతో వారి నివాసానికి వెళ్లి మృతుడి భౌతిక దేహాన్ని పూల మాలలు వేసి నివాళులర్పించారు. అశ్వాపురం మండల BRS పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో BRS సుదిరెడ్డి సులక్షణ,మండల BRS పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్,వైస్ ఎంపీపీ కంచు గట్ల వీరభద్రం,మండల BRS పార్టీ సీనియర్ నాయకుడు సుదిరెడ్డి గోపి రెడ్డి,మండల ఎస్సీసెల్ అధ్యక్షులు గొర్రెముచ్చు వెంకటరమణ,మండల యువజన విభాగం అధ్యక్షులు గద్దల రామకృష్ణ,మండల యువజన విభాగం ప్రచారా కార్యదర్శి జూపెల్లి కిరణ్, యువజన నాయకులు పిట్టా శ్రీను,ముత్యాల నరసింహారావు, దేవిడ్, సంపత్, వెంకటేశ్వర్లు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.





# హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు పండ్లు సర్పంచ్ మల్లారెడ్డి అందజేత

**అశ్వాపురం అక్టోబర్ 14 (విజయం న్యూస్):** అశ్వాపురం మండలంలోని మొండికుంట గ్రామ పంచాయతీ కార్యాలయంలో హెల్త్ డిపార్ట్మెంట్



ఆధ్వర్యంలో సర్పంచ్ మద్ది మల్లారెడ్డి అధ్యక్షతన విలేజ్ హెల్త్ శానిటేషన్ న్యూట్రిషన్ కమిటీ( వి హెచ్ ఎస్ ఎన్ సి) సమావేశం జరిగింది. ఈ సమావేశం నకు. ముఖ్య అతిదిగా అశ్వాపురం మండల స్పెషల్ ఆఫీసర్ బానోత్ వీరన్న హాజరు అయినారు. ఈ సమావేశం లో పాల్గొన్న గర్భిణీ స్త్రీలు, బాలింతలు గురించి మాట్లాడుతూ మంచి ఆరోగ్యానికి, పరిశుభ్రత కు తీసుకోవాల్సిన చర్యలు గురించి తెలియజేస్తూ, కెసిఆర్ కిట్టు, ఆడపిల్ల పుడితే 13000, మగ పిల్లవాడు పుడితే 12000 రూపాయలు కాకుండా తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి లబ్ధిదారులు కు అందజేస్తుంది. అలాగే సర్పంచ్ సహకారం తో గర్భిణీ స్త్రీలకు పండ్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లోపాలకవర్గ సభ్యులు కొల్లు ఉప్పలరెడ్డి,ఏ ఎన్ ఎమ్ లలితాకుమారి, అంగన్వాడీ టీచర్స్ హంసవేణి,సుధా, లత, ఆశా వర్కర్లు, గర్భిణీ స్త్రీలు, మహిళలు పాల్గొన్నారు.అక్కడినుండి స్పెషల్ ఆఫీసర్ బానోత్ వీరన్న మొండికుంట లోని ప్రాథమిక పాఠశాల లో మన ఊరు – మన బడి కింద 29 లక్షలు శాంక్షను అయినందున ముందుగా పాత గదులకు రేపైర్స్ పూర్తి కావస్తున్నందున పరిశీలన చేసి అందులోనే ఐటీసీ వారి సహాయం 7.50 లక్షలు, గ్రామ పంచాయతీ నిధులు 1.88 లక్షలు తో నిర్మిస్తున్న బిల్డింగ్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. అలాగే స్కూల్ పిల్లలకు వండిన భోజనం ను కూడా పరిశీలించారు.

# ఆలయాల కమిటీ చైర్మన్‌గా చీదెళ్ల పవన్ కుమార్..

**చంద్రుగొండ అక్టోబర్ 14 (విజయం న్యూస్):** చంద్రుగొండ పంచాయతీ దేవాలయాల కమిటీ చైర్మన్ గా చీదెళ్ల పవన్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం జరిగిన పంచాయితీ ఆలయ పాలకమండలి, గ్రామస్తుల విస్తృతస్థాయి సమావేశంలో చీదెళ్ల పవన్ కుమార్ ను సెక్రటరీలుగా సంకా శంకర్, బుంగా శ్రీనివాసరావు, ట్రెజరీగా అంతటి సత్యనారాయణ తో పాటు, మరో 15 మంది ఆలయ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. లంకలవాగు ముత్యాలమ్మ ఆలయంలో ఆలయ పాలకమండలిని ప్రత్యేకంగా పూజలు చేశారు. పాలకమండలిని





ఏకగ్రీవంగా ఎన్నుకోగా, వేద పండితులు వి.వి.ఆర్.కెమూర్తి నూతన కమిటీ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించి, బాధ్యతలు అప్పగించారు. దేవాలయాల ( ఆంజనేయ స్వామి, శివాలయం, మహాలక్ష్మి, సాయిబాబా, ముత్యాలమ్మ,మైసమ్మ, బొడ్రాయి, లంకలవాగు ముత్యాలమ్మ ఆలయాలు ) కమిటీకి ఇకపై పూర్తిస్థాయిలో ఆలయ పాలక మండలిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కమిటీ చైర్మన్ గా చీదెళ్ల పవన్ కుమార్, వైస్ చైర్మన్ గా కిరణ్ కుమార్ రెడ్డి, అప్పారావు, మండల టీఆర్ఎస్ పార్టీ ప్రత్యేకంగా శాలవతో అభినందించింది. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్( బిఆర్ఎస్) మండల అధ్యక్షులు, ఎంపీటీసీ దారా వెంకటేశ్వరరావు (బాబు ) టీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు సత్తి నాగేశ్వరరావు, ఉన్నం నాగరాజు, సూర వెంకటేశ్వర్లు, వంకలపాటి బాబురావు, సిపిఎం నాయకులు పెద్దిని వేణు, కాంగ్రెస్ యువజన నాయకులు కేశవబోయిన నరసింహారావు, గ్రామస్తులు కిరణ్,మల్లెం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రుద్రసహిత నవ చండీ యాగం బ్రోచర్ ఆవిష్కరణ

**బూర్గంపహాడ్, అక్టోబర్ 14(విజయం న్యూస్):** రుద్ర సహిత నవ చండీయాగ బ్రౌచర్ ను సారపాకలోని జలగం చంద్రశేఖర్ కార్యాల యంలో శుక్రవారం నిర్వాహకులు ఆవిష్కరిం చారు. మండల పరిధిలోని తాళ్ల గుమ్మూరు పంచాయతీ పరిధిలోని శ్రీ సత్యనారాయణ స్వామీ ఫంక్షన్ హాల్ నందు నవంబర్ 11వ



తేదీ నుంచి మూడు రోజులపాటు నిర్వహించనున్న ఈ యాగం గూర్చిన వివరాలను నిర్వాహకులు విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రపంచ శాంతికి అందరూ సుఖశాంతులతో జీవించాలని సంకల్పంతో చేస్తున్న ఈ యాగానికి ప్రతి ఒక్కరు సహకరించాలని పిలుపునిచ్చారు. అత్యంత భక్తిశ్రద్ధలతో యాగాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో నిర్వాహకులు ఊటుకూరి రమణమూర్తి,జలగం జగదీశ్, గంగిరెడ్డి నాగార్జున రెడ్డి,జడ్పీటీసీ కామి రెడ్డి శ్రీలత, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.